www.aksharadarbar.com
శుక్రవారం 30, ఆగస్టు 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :177 | పేజీలు : 05 | వెల : 05



పూర్తి వివరాలతో రేపటి సంచికలో..

కాటారంలో సిండికేట్ పుష్ప

- రెడ్డి సాబ్ కొత్త అవతారం
- గోవాను తలపిస్తున్న కాటారం
- వైన్ షాపుల్లో దొరకని కేఫ్ బీర్లు.. బెల్ట్‌షాపుల్లో ప్రత్యక్షం
- రెడ్డి సాబ్ లిక్కర్ మాఫియాకు నిలువెత్తు సాక్షాత్కారం



మరిన్ని కథనాలు రేపటి సంచికలో

క్వింటాకు రూ.400

(పీడీఎస్ లో సన్న బియ్యం వసూళ్లు!)

- ఎంఎల్ఎస్ గోదాములకు నెలనెలా పీడీఎస్ రైస్ సరఫరా
- ఆ రైస్ బ్యాగుల్లో దొడ్డు బియ్యంతో పాటు సన్న బియ్యం బస్తాలు
- సన్నబియ్యాన్ని గుర్తించి ఎంఎల్ఎస్ గోదాము వద్ద డీలర్లకు అందజేత
- క్వింటాల్ లెక్కన డీలర్ల నుంచి ముందే వసూలు
- తద్వారా సమకూరుతున్న ఆదాయాన్ని వాటాలుగా పంపకం
- హనుమకొండ ఎంఎల్ఎస్ గోదాము వద్ద అడ్డూ అదుపు లేని అక్రమాలు
- 'అక్షరదర్బార్' కథనంతో రంగంలోకి నిఘా విభాగాలు

పౌర సరఫరాల సంస్థకు చెందిన హనుమకొండలోని మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ గోదాము వద్ద అక్రమాలు అడ్డూ అదుపు లేకుండా సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ నెలనెలా తూకం వేయకుండా పెద్ద మొత్తంలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) రైస్ ను మిగుల్చుకోవడమే కాకుండా సన్న బియ్యం రూపంలో కూడా అదనపు ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నట్లు సమాచారం. రేషన్ దుకాణాలకు అందజేయడం కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న పీడీఎస్ రైస్ నుంచి సన్నబియాన్ని కొందరు డీలర్లకు ఇస్తుండటం ద్వారా ఒక్కో క్వింటాకు రూ.400 చొప్పున వసూలు చేస్తున్నట్లు తెలిసింది. తాజాగా 'అక్షరదర్బార్' పత్రిక వెలుగులోకి తేవడంతో ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు రంగంలోకి దిగినట్లు సమాచారం.

05

—అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

రంగంలోకి విజిలెన్స్!

- అడిషనల్ సూపరింటెండెంట్ బాలకోటి ఆధ్వర్యంలో తనిఖీలు
- దవాఖాన నిర్మాణ అంచనా వ్యయం రూ.1116 కోట్ల నుంచి 1725.95 కోట్లకు పెరగడంపై ఆరా..
- ఆర్ అండ్ బీ అధికారుల నుంచి దస్త్రాల సేకరణ..
- సంచలనం రేపుతున్న పరిణామాలు..

వరంగల్‌లోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సందర్శించిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

ప్రభుత్వరంగంలో దేశంలోనే అతి పెద్ద ఆస్పత్రిగా నిర్మితమవున్న వరంగల్‌లోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌పై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. 20.76 లక్షల చదరపు అడుగుల స్థలంలో నగరం నడిబొడ్డున 24 అంతస్తులతో రూపుదిద్దుకుంటోంది ఈ హాస్పిటల్. నగర పర్యటనలో భాగంగా గత జూన్ 29న సీఎం రేవంత్‌రెడ్డి దవాఖానను సందర్శించి పనుల పురోగతిపై ఆరా తీసిన సంగతి తెలిసిందే. దవాఖాన నిర్మాణ అంచనా వ్యయం రూ. 1116 కోట్ల నుంచి ఏకంగా 1725.95 కోట్లకు పెరగడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా గురువారం వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణంపై సర్కార్ గురువారం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఈమేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించడం సంచలనంగా మారింది. తెల్లవారే సరికి అధికారులు రంగంలోకి దిగడం.. దవాఖానను సందర్శించడం.. అధికారుల నుంచి వివరాలు తెలుసుకోవడం.. దస్త్రాలు సేకరించడం చకచకా జరిగిపోయాయి. ఈక్రమంలోనే విజిలెన్స్ రిపోర్టుపై ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. – అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

04

రుణాల మాటున దోపిడీ?!

- లక్షల్లో పోగు చేసుకుంటున్న దళారులు
- బ్యాంకు రుణాలు మంజూరులో వారిదే కీలక పాత్ర
- ఒక్కో రైతు నుంచి రూ. 15 నుంచి 20వేల కమిషన్...
- లబోదిబోమంటున్న అన్నదాతలు

02

2026 నాటికి దేవాదుల పూర్తి..

రాష్ట్ర ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత ఈ ప్రాజెక్టే..

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మంత్రులు పొంగులేటి, సీతక్కతో కలిసి దేవాదుల ప్రాజెక్టు సందర్శన

02

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

2026 నాటికి దేవాదుల పూర్తి..

- ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత ఈ ప్రాజెక్టే..
- సాగులోకి 89 వేల 312 ఎకరాల కొత్త ఆయకట్టు
- గోదావరి జలాలతో ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తాం..
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మంత్రులు పొంగులేటి, సీతక్కతో కలిసి దేవాదుల ప్రాజెక్టు సందర్శన
- పనుల పురోగతిపై నీటి పారుదలశాఖ అధికారులతో సమీక్ష
- నాణ్యతతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశం

దేవాదుల ప్రాజెక్టును సందర్శిస్తున్న మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

అక్షర దర్బార్, ములుగు :

2026 మార్చి నాటికి దేవాదుల ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా దేవాదుల ప్రాజెక్ట్‌ను భావిస్తుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి ములుగు జిల్లాలో పర్యటించారు. దేవాదుల ప్రాజెక్టును సందర్శించారు. ఇన్‌టేక్‌వెల్, పంప్‌హౌజ్‌ను పరిశీలించారు. అనంతరం దేవాదుల ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వద్ద దేవాదుల ప్రాజెక్టు, సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ పనుల పురోగతిపై జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటితో సీతక్కతో కలసి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల, ఇంజినీరింగ్ అధికారులు, ఏజెన్సీలతో సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... 2008 సంవత్సరంలో శిలాఫలకం వేసిన దేవాదుల ప్రాజెక్టును 2026 సంవత్సరం మార్చిలోపు పూర్తి చేస్తామన్నారు. గోదావరి జలాలతో ఉమ్మడి వరంగల్, నల్గొండ, కరీంనగర్ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు నీటి పారుదల శాఖ అధికారులు పనులను నాణ్యతతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గడువు లోగా దేవాదుల పూర్తి చేసి 5 లక్షల 57 వేల ఎకరాలకు నిరందిస్తామని అన్నారు. సమ్మక్క సాగర్ బ్యారేజి కట్టడం వల్ల 300 రోజులపాటు 60 టీఎంసీల సాగునీరు ఎత్తిపోతల ద్వారా అందిస్తామని అన్నారు. దీని ద్వారా వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ, సూర్యాపేట, యాదా ద్రి భువనగిరి జిల్లాలు సస్యశ్యామలం అవుతాయన్నారు.

3 వేల ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంది : మంత్రి పొంగులేటి

ప్రాజెక్టు కోసం సుమారు 3 వేల ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందని మంత్రి పొంగులేటి అన్నారు. రైతులను రాజు ను చేయడమే ఉద్దేశ్యం తో ప్రాజెక్ట్ లకు అధిక ప్రాదాన్యత ఇస్తూ అన్ని ప్రాజెక్ట్ లను పూర్తి చేస్తామని తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌తో ఉన్న సమస్యను పరిష్కరించడం కోసం అధికారులను ఆ రాష్ట్రానికి పంపామని అన్నారు.సమ్మక్క సారలమ్మ బ్యారేజ్ స్టోరేజ్ చేసిన నీటిని లిఫ్ట్ చేయనున్నట్లు తెలిపారు.

పరిహారం అందిస్తాం.. సీతక్క

కన్నాయిగూడెం ప్రాంతంలో తుపాకులగూడెం బ్యారేజ్ దేవాదుల బ్యారేజ్ నిర్మాణం కోసం భూమి కోల్పోయిన రైతులకు మానవీయ కోణంలో ఆలోచించి తగినంత నష్టపరిహారం అందించాలని సీతక్క అన్నారు. మంగపేట, కన్నాయిగూడెం, ఏటూనాగారంలలో కాలువలపై ఏర్పాటు చేసిన లిఫ్టులు సరిగా పనిచేయక తాగునీరు అందడం లేదన్నారు. రామప్ప నుండి పాకాల పోయే ప్రాంతంలో 6 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు కాలువలు నిర్మించాలని కోరారు. రామప్ప నుండి లక్నవరానికి కెనాల్ మంజూరు చేశారని, కానీ ఇప్పటివరకు భూసేకరణ జరగలేదన్నారు. రామప్ప లక్నవరం లింక్‌ను త్వరగా పూర్తిచేయాలని మంత్రి సీతక్క కోరారు. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, యశశ్వినిరెడ్డి, డాక్టర్ మురళినాయక్ తమ తమ నియోజకవర్గాల్లో ప్రాజెక్టుల నిర్మాణం, పెండింగ్, కాలువల పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ తదితర సాగునీటి సమస్యలను మంత్రులకు వివరించారు. సమావేశంలో కలెక్టర్ దివాకర, ఎస్పీ శబరీష్, ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా, నీటి పారుదల శాఖ అధికారులు, ఏజెన్సీలు, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నగర మేయర్ గుండు సుధారాణి

నవరాత్రులకు ఘనంగా ఏర్పాట్లు

- గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట చర్యలు
- నగర మేయర్ గుండు సుధారాణి
- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ తో కలిసి సమావేశం

అక్షరదర్బార్, హన్మకొండ: గణేష్ ఉత్సవాలు, నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో గణేష్ ఉత్సవాలు, నిమజ్జనానికి బల్దియా వ్యాప్తంగా చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి మేయర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... 66 డివిజన్ల వ్యాప్తంగా వినాయక చవితికి పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందజేయడం పట్ల మేయర్ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రతి సంవత్సరం బల్దియా నేతృత్వంలో అన్ని చర్యలు తీసుకుంటుందని, ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. హన్మకొండ, వరంగల్‌లోని 24 నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లు చేశామన్నారు. కట్ట మల్లన్న చెరువు చిన్న వడ్డేపల్లి చెరువు, కోట చెరువు, ఉర్సు గుట్ట చెరువు, బెస్తం చెరువు, పెద్ద చెరువు, అగర్తల చెరువు, బంధం చెరువు, సిద్దేశ్వర గుండం, చల్లా చెరువు గోపాల్ పూర్ చెరువు, భీమారం చెరువు, హసన్‌పర్తి పెద్ద చెరువు తదితర చెరువుల్లో భద్రతా చర్యలుచేపట్టాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాలను సునాయాసంగా నిమజ్జనం చేసేందుకు 24 క్రేన్ లతో పాటు ప్రత్యేకంగా హైద్రాబాద్ లో ఉపయోగించే విధంగా 2 భారీ క్రేన్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మేయర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ సీహెచ్ రాజేందర్ రెడ్డి, ఎస్ ఈ లు ప్రవీణ్ చంద్ర, రాజయ్య , సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, ప్రసన్నరాణి తదితరులు పాల్గొన్నారు.

రుణాల మాటున దోపిడీ!

- లక్షల్లో దోచుకుంటున్న దళారులు
- బ్యాంకు రుణాలు మంజూరులో వారిదే కీలక పాత్ర
- ఒక్కో రైతు నుంచి రూ. 15 నుంచి 20వేల కమిషన్..
- లబోదిబోమంటున్న రైతన్నలు

అక్షర దర్బార్, కేసముద్రం:

రైతులకు అందాల్సిన బ్యాంకు రుణాలపై దళారులు మోపయ్యారు. అడ్డదారుల్లో రైతుల రుణాలను అక్రమంగా దోచేయడానికి కాచుకు కూర్చున్నారు. రైతులకు అండగా నిలవాల్సిన బ్యాంకు అధికారులు కూడా దళారులకే వత్తాసు పలుకుతున్నారు. జిల్లాలోని ఆ ఒక్క మండలంలోనే ఈ తతంగం జరగడం ఇప్పుడు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. మహబూబాద్ జిల్లా కేసముద్రం మండల పరిధిలోని రైతుల నుంచి నయా దోపిడి షురూ అయ్యింది. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు రుణమాఫీ చేయగా.. వివిధ బ్యాంకులు.. అన్నదాతలకు కొత్త రుణాలను అందిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన దళారులు.. రైతుల లోన్ల దోపిడికి ఎత్తుగడ వేశారు.

బ్యాంకులో రైతులు రుణాలు పొందాలంటే పలు పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. పట్టా పాస్ బుక్, పహాని, వన్ బీ,ఆధార్, బ్యాంక్ అకౌంట్ మొదలు ఇతరత్రా పత్రాలను బ్యాంకులో అధికారులకు సమర్పించాలి. వాటిని వెరిఫై చేసి రైతులకు లోన్లు ఇవ్వాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులది. కానీ.. రైతులు ఈ పత్రాలు అన్ని సమర్పించినా... లోన్లు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారు. పత్రాలు సరిగ్గా లేవనే కారణాలను చూపుతూ.. అప్లికేషన్స్ రిజెక్ట్ చేస్తున్నారు. అదే దళారుల నుంచి పత్రాలు వెళ్తే మాత్రం బ్యాంకు అధికారులు లోన్లు మంజూరు చేస్తున్నారు. దీంతో.. రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. ఒక్కో రైతు నుంచి రూ. 15 నుంచి మొదలు..20వేల వరకు వసూళ్లు చేస్తున్నారని సమాచారం. ఈ కమిషన్‌లో దళారులకు,బ్యాంకు అధికారులకు పాలు ఉందని ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. అందుకే దళారుల రూపానా వచ్చిన అప్లికేషన్స్‌నే బ్యాంకు అధికారులు అప్రూవల్ చేస్తున్నారు. ఈ వ్యవహారం కేసముద్రం పరిధిలోని అన్ని బ్యాంకుల్లో కొనసాగుతుందని తెలుస్తోంది. రైతులు బయటికి చెప్పలేక.. అటు బ్యాంకు అధికారులను ప్రశ్నించలేక.. వచ్చిందే చాలు అనుకొని కమిషన్లు అప్పజెప్తూ.. లోన్లు పొందుతున్నారు. పై అధికారులకు విషయం తెలిసిందా లేక తెలియదా అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు.. అన్నదాతలు ఈ కమిషన్ల దోపిడికి లబోదిబో మంటున్నారు. వచ్చే లోన్లో.. ఇలా కమిషన్లు దోపిడి చేయడం అన్యాయమని మండిపడుతున్నారు. రూ. 20వేలు నిర్ధాక్షిణ్యంగా కోల్పోవడమంటే.. దారుణం అంటున్నారు. ఆ నగదు.. కనీసం ఎరువులకు, కూలీల ఖర్చులకు వెళ్తాయని కానీ.. ఇలా దోపిడి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. తక్షణమే పై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరి అధికారులు స్పందించి చర్యలు చేపడతారా లేదా వేచి చూడాల్సిందే.

సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పై నజర్

- దవాఖానను పరిశీలించిన విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు
- నిర్మాణానికి సంబంధించిన రికార్డులు తనిఖీ

అక్షరదర్బార్, హన్మకొండ : విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీజీ సీవీ ఆనంద్ ఆదేశాల మేరకు వరంగల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అడిషనల్ సూపరింటెండెంట్ బాలకోటి వరంగల్ సూపర్ స్పెషాలిటీ దవాఖానను సందర్శించారు. ఆర్అండ్ బీ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. దవాఖాన నిర్మాణ వ్యయం రూ. 1100 కోట్ల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మరో 625.95 కోట్లు పెరగడానికి గల కారణాలను గురించి ఎంక్వయిరీ చేశారు. అందులో భాగంగా సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజినీర్ ఆర్ అండ్ బి కార్యాలయం నుండి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణంకు సంబంధించిన రికార్డ్స్ ను కూడా పరిశీలించారు. విచారణ పూర్తి అయ్యాక రిపోర్ట్ ను ప్రభుత్వానికి సమర్పించనున్నారు. వరంగల్ లోని సూపర్ స్పెషాలిటీ దవాఖాన అంచనా వ్యయం భారీగా పెరిగింది గతంలోనూ సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈక్రమంలోనే విజిలెన్స్ అధికారులు దవాఖానను సందర్శించి రికార్డులు పరిశీలించడం ప్రాధాన్యం సంతరించుకుంది. నివేదిక తర్వాత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది అనేది ఆసక్తకరంగా మారింది. తనిఖీల్లో విజిలెన్స్ సీఐలు అనిల్, రాజేష్, కానిస్టేబుల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

రాంనగర్‌లో హైడ్రా హడల్

అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు

అక్షరదర్బార్, హైదరాబాద్: హైదరాబాద్‌లోని అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్‌లో హైడ్రా కూల్చివేతలకు దిగింది. మూడు ప్రత్యేక బృందాలుగా దాదాపు 70 మంది ప్రత్యేక సిబ్బంది అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేశారు. 1-9-18/9 సర్వే నెంబర్ గల స్థలంలో అక్రమంగా నిర్మాణం చేపట్టారని గతంలో కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. అదేవిధంగా రోడ్డును కబ్జా చేసి, ఆ స్థలంలో అక్రమంగా కల్లు కాంపౌండ్ కొనసాగుతుందని స్థానికులు ఫిర్యాదు చేశారు. రాంనగర్ చౌరస్తాలోని మణెమ్మ కాలనీలో నాలాను ఆక్రమించి నిర్మించిన కొన్ని కట్టడాలను రెండు రోజుల క్రితం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. వీటిపై నివేదిక సమర్పించాలని జీహెచ్ఎంసీ, రెవెన్యూ శాఖ అధికారులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. నిర్మాణాలు అక్రమమే అని నిర్ధారించిన అనంతరం హైడ్రా అధికారులు శుక్రవారం ఉదయం కూల్చివేతలు చేపట్టారు. ఫిర్యాదు ఇచ్చిన రెండ్రోజుల్లోనే హైడ్రా చర్యలకు ఉపక్రమించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

మాట్లాడుతున్న చందుపట్ల కీర్తిరెడ్డి

శాయంపేటలో బీజేపీ సభ్యత్వ నమోదు

అక్షర దర్బార్, పరకాల: శాయంపేట మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గడ్డం రమేష్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. విశ్వగురువుగా భారత్ గా మారాలన్నా, వికసిత్ భారత్ సాకారం కావాలన్నా బీజేపీతోనే సాధ్యమని అన్నారు. సభ్యత్వం నమోదు కోసం 88000 02024 నంబర్ కి కాల్ చేస్తే వచ్చే లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చు తెలిపారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, విజయ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఉప్పురాజు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, శివ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, మండల ఉపాధ్యక్షులు సత్యనారాయణ, దళిత మోర్చా మండల అధ్యక్షులు సురేష్ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన జీవితానికి ఎన్సీసీ దోహదం

బాలాజీ టెక్నో స్కూల్ ను సందర్శించిన కల్నల్ రామదురై

అక్షర దర్బార్, నర్సంపేట : క్రమశిక్షణతో కూడిన జీవితానికి ఎన్సీసీ దోహదపడుతుందని ఎన్సీసీ పదో బెటాలియన్ అధికారి కల్నల్ రామదురై అన్నారు. శుక్రవారం లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్ ను ఆయన సందర్శించారు. పదో బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్రూప్ నెంబర్(06) బాలాజీ టెక్నో స్కూల్ ని పర్యవేక్షించారు. ఆయనకు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్ స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎన్సీసీ థర్డ్ ఆఫీసర్ రియాజుద్దీన్, కేడెట్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్నల్ రామదురైకి పుష్పగుచ్ఛం ఇస్తున్న చైర్మన్


నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న రాణా ప్రతాప్ రెడ్డి

నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట : మండలంలోని గురిజాల గ్రామ యూత్ నాయకులు ఉమ్మల్ల గణేష్-అనిత వివాహ వేడుకకు బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ ఆముదాల రమేష్, జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, ఎస్టీ మోర్చా పట్టణ అధ్యక్షుడు బానోతు రాజేందర్, పట్టణ అధ్యక్షుడు తప్పెట్ల సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలువేరు అన్వేష్ తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

అక్షర దర్బార్, కేసముద్రం: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం (ధర్మన్న భవన్) లో వారు మీడియాతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నిత్యావసరాల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిత్యావసరాల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. గుంతలమయమైన కేసముద్రం మండల కేంద్రంలోని రోడ్లకు ప్రభుత్వం తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కాసు సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చొప్పరి శేఖర్, మంద భాస్కర్

చిన్నారిని ఆశీర్వదించిన చైర్ పర్సన్..

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపల్ విలీన గ్రామం రాజీపేట (బుడగ జంగాల కాలనీ)లో మోతే మహేష్-లావణ్య కుమారుడు శ్రీహన్స్ పుట్టినరోజు వేడుకలకు పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆయనవెంట మోతే రాజయ్య, ఉడుత శివ, సిరిగిరి మల్లేష్, సమ్మయ్య ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో జర్నలిస్టుల శ్రమదానం

- మొరం పోసి ప్రాంగణాన్ని చదును చేసిన పాత్రికేయులు
- పాల్గొన్న సీఐ సర్వయ్య, ఎస్సై మురళీధర్ రాజ్
- కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

అక్షర దర్బార్,కేసముద్రం: కేసముద్రం స్టేషన్ జెడ్పీఎస్ఎస్ పరిసరాలను శుభ్రం చేసేందుకు టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ కేసముద్రం పాత్రికేయులు ముందుకొచ్చారు. పాఠశాల ఆవరణలో రాకపోకలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బంది పడుతుండగా యూనియన్ మండల అధ్యక్షుడు ఎసల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టులు శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో మొరం పోసి చదును చేశారు. కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, ఎస్ఐ మురళీధర్ రాజ్ పాల్గొన్నారు. అనంతరం పాత్రికేయులు, విద్యార్థులతో కలిసి సీఐ, ఎస్ఐ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఐ సర్వయ్య మాట్లాడుతూ.. కేసముద్రం పాత్రికేయులు పాఠశాల ఆవరణలో శ్రమదానం చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాత్రికేయులు గాజుల రవి, వేల్పుల రేవంత్, రవిచంద్ర, యాకన్న, రాజు, మహేందర్, వంశీ, హెచ్ఎం బందెల రాజు, శ్రీనివాస్, మధు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానం చేస్తున్న జర్నలిస్టులు, పోలీసులు

- వరంగల్ లోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను సందర్శించిన విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు
- అడిషనల్ సూపరింటెండెంట్ బాలకోటి ఆధ్వర్యంలో తనిఖీలు
- దవాఖాన నిర్మాణ అంచనా వ్యయం రూ.1116 కోట్ల నుంచి 1725.95 కోట్లకు పెరగడంపై ఆరా..
- ఆర్ అండ్ బీ అధికారుల నుంచి దస్త్రాల సేకరణ..
- సంచలనం రేపుతున్న పరిణామాలు..

రంగంలోకి విజి'లెన్స్'!

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ప్రభుత్వరంగంలో దేశంలోనే అతి పెద్ద ఆస్పత్రిగా నిర్మితమవున్న వరంగల్‌లోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌పై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. 20.76 లక్షల చదరపు అడుగుల స్థలంలో నగరం నడి బొడ్డున 24 అంతస్తులతో రూపుదిద్దుకుంటోంది ఉ హాస్పిటల్. నగర పర్యటనలో భాగంగా గత జూన్ 29న సీఎం రేవంత్‌రెడ్డి దవాఖానను సందర్శించి పనుల పురోగతిపై ఆరా తీసిన సంగతి తెలిసిందే. దవాఖాన నిర్మాణ అంచనా వ్యయం రూ. 1116 కోట్ల నుంచి ఏకంగా 1725.95 కోట్లకు పెరగడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి అప్రూవల్ లేకుండా కేవలం మౌఖిక ఆదేశాలతో అంచనా వ్యయం రూ. 609 కోట్లకు పెంచడంపై సీరియస్ అయ్యారు. అంతేగాక.. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్దేశిత గడువు సెప్టెంబర్ 30లోపు నిర్మాణం పూర్తిచేయాలని ఆదేశించారు. ఈక్రమంలోనే తాజాగా వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణంపై సర్కార్ గురువారం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఈమేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించడం సంచలనంగా మారింది. అంచనాలు పెంచడానికి దారితీసిన పరిస్థితులు, అందుకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించారు. ప్రభుత్వం నిన్ననే విజిలెన్స్ విచారణకు ఆదేశించడం.. తెల్లవారే సరికి అధికారులు రంగంలోకి దిగడం.. దవాఖానను సందర్శించడం.. అధికారుల నుంచి వివరాలు తెలుసుకోవడం.. దస్త్రాలు సేకరించడం చకచకా జరిగిపోయాయి. ఈక్రమంలోనే విజిలెన్స్ రిపోర్టుపై ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

- తనిఖీలు అందుకేనా..

వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా అత్యాధునిక వైద్య సేవలను ప్రజలను అందుబాటులోకి తేవాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంకల్పించింది. నగరం నడిబొడ్డున సెంట్రల్ జైల్ స్థలం 57 ఎకరాల్లో రూ.1,116 కోట్ల అంచనా వ్యయంతో దవాఖాన నిర్మాణ పనులను మొదలుపెట్టింది. ఈ మేరకు 2021 జూన్ 11న జైళ్ల శాఖ నుంచి ఆర్ అండ్ బీకి భూమిని అప్పగించింది. 2021 డిసెంబర్ 4న పాలనపరమైన అనుమతులిస్తూ ప్రభుత్వం రూ. 11 వందల కోట్లను మంజూరు చేసింది. నిర్మాణ పనులను ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించింది. 1116.10 కోట్లతో పనులు పూర్తి చేసేందుకు ఎల్ అండ్ టీ 2022 మే 9న అగ్రిమెంట్ చేసుకుంది. 2024 సెప్టెంబర్ 30లోపు దవాఖాన నిర్మాణం పూర్తి చేసి చేసేందుకు అగ్రిమెంట్ చేసుకుంది. అయితే.. 16.50 లక్షల ఎస్ఎఫ్టీ 20.85 లక్షలకు చేరడంతో దవాఖాన నిర్మాణ అంచనా వ్యయం రూ. 1116 కోట్ల నుంచి రూ.1725.95 కోట్లకు చేరింది. ప్రభుత్వం నుంచి అప్రూవల్ లేకుండా కేవలం మౌఖిక ఆదేశాలతో అంచనా వ్యయం రూ. 609 కోట్లకు పెంచడంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టిసారించింది. ప్రస్తుతం దాదాపు 20 లక్షల ఎస్ఎఫ్టీ లో దవాఖాన భవన నిర్మాణం పూర్తయింది. మొత్తం పనుల్లో ఇప్పటి వరకు సుమారు 60 శాతం పూర్తవగా, ఇంకో 40 శాతం మేర పనులు చేపట్టాల్సి ఉంది. ఈక్రమంలోనే 20 లక్షల ఎస్ఎఫ్టీలో చేపట్టిన పనుల పురోగతిని విజిలెన్స్ అధికారుల బృందం తనిఖీ చేసింది.

- దేశంలోనే అతి పెద్ద ఆస్పత్రి..

మొదట 1,750 పడకల సామర్థ్యంతో 16.50 లక్షల చదరపు అడుగులతో నిర్మించాలని అధికారులు డిజైన్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి మార్పులు సూచించిన ఈ హాస్పిటల్ పడకల కెపాసిటీ 2,100కు పెరిగింది. దీంతో 20.76 లక్షల చదరపు అడుగులతో నిర్మాణ పనులు చేపట్టారు. హాస్పిటల్ బ్లాక్ ఒకటే 19.26 లక్షల చదరపు అడుగులు ఉంటుంది. మిగతా 1.50 లక్షల చదరపు అడుగుల్లో ధర్మశాల, యుటిలిటీ బ్లాక్, కిచెన్ అండ్ డైనింగ్, క్రీచ్, సెక్యూరిటీ క్యాబిన్, లాండ్రీ, మార్చురీ, న్యూ యుటిలిటీ ఉన్నాయి. ఇక ఈ హాస్పిటల్ బ్లాక్‌లో మొత్తం 42 లిఫ్టులు ఉండబోతున్నాయి. వీటిలో 13 మంది సామర్థ్యంలో ఉన్న ప్యాసింజర్ లిఫ్టులు 8, పదిహేను మంది ప్యాసింజర్ లిఫ్టులు 2, 20 మంది పేషెంట్ బెడ్ లిఫ్టులు 20, ఇరవై తొమ్మిది మంది ప్యాసింజర్ల బెడ్ లిఫ్టులు 12 ఉంటాయని అధికారులు వెల్లడించారు. అంతేగాక ఒకేసారి ఆరు లేదా ఏడు శవ పరీక్షలు జరపడంతో పాటు 72 మృతదేహాలను భద్రపరచడానికి సరిపడా కెపాసిటీతో మార్చురీ నిర్మితమవుతోంది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మొత్తం మూడు బ్లాకులుగా, 34 విభాగాలతో, 57 ఎకరాల స్థలంలో 24 అంతస్తులతో నిర్మితమవుతోంది. ఈ ఆసుపత్రిలో సుమారు 500 మంది వైద్యులు, వెయ్యి మందికిపైగా నర్సులు, పారా మెడికల్ సిబ్బందితోపాటు ఇతర సిబ్బంది పని చేయనున్నారని ఆర్ అండ్ బీ అధికారులు వెల్లడించారు.

స్మశాన వాటికకు

మోక్షమెప్పుడో..?

- అసంపూర్తిగా అంబేద్కర్ భవన్
- గత ప్రభుత్వంలోనే నిధులు మంజూరు
- టెండర్ అయినప్పటికీ ప్రారంభం కాని పనులు
- ఎమ్మెల్యే, కలెక్టర్లకు విన్నవించినా ఫలితం శూన్యం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఇబ్బంది పడుతున్న అంబేద్కర్ నగర్ వాసులు

అక్షర దర్బార్, తొర్రూరు : తొర్రూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రజలు ఇరవై ఏళ్లుగా స్మశాన వాటిక కోసం ఎదురు చూస్తున్నారు. అంబేద్కర్ నగర్ ప్రాంతంలో ఎవరైనా చనిపోతే బురదమడుగు, ముళ్ల కంపల్లో నుంచి నడిచి వెళ్లి దహన సంస్కారాలు చేయాల్సిన దారుణ పరిస్థితి. గతంలో పనులు చేసినా అసంపూర్తిగా నిర్మాణాలు జరిగాయి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్మశాన వాటిక నిర్మాణం కోసం రూ.50 లక్షలు, కూలిపోయే దశలో ఉన్న అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ స్థానంలో అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం రూ.కోటి మంజూరు చేశారు. ఇట్టి పనులపై టెండర్ పూర్తయి పనులు ప్రారంభించకపోవడంతో స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి, ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే, కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పినా ఇప్పటివరకు ఎవరు కూడా పనులు చేపట్టకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు అభివృద్ధిని పట్టించుకోకుండా కాలయాపన చేయడం మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి నిధులు మంజూరై, టెండరైన అంబేద్కర్ నగర్ స్మశాన వాటిక, అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అక్రమ ఇసుక రవాణాపై ఎస్సై ఉక్కుపాదం

లారీ, ట్రాక్టర్ స్వాధీనం, కేసు నమోదు

అక్షర దర్బార్,రేగొండ: మండలంలో అక్రమ ఇసుక రవాణాపై రేగొండ ఎస్సై ఎన్.సందీప్ కుమార్ ఉక్కుపాదం మోపాడు. కొన్ని రోజుల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుకాసురాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నాడు. శుక్రవారం లింగాల క్రాస్ వద్ద ఎస్సై పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న లారీ, ట్రాక్టర్ ను పట్టుకున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ యజమాని దమ్మన్నపేట గ్రామానికి చెందిన నడిపెల్లి శ్రీనివాసరావు, ట్రాక్టర్ యజమాని కాల్వపల్లికి చెందిన ముర్రి హరీష్ పై కేసు నమోదు చేశాడు. అలాగే దమ్మన్నపేటలో ఇసుక డంప్ ను సీజ్ చేసినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు, చొరబాట్లకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇంటి వద్దకే సీఎంఆర్ఎఫ్ చెక్కులు

- ఆపన్న హస్తం అందిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు
- ఆనందం వ్యక్తం చేస్తున్న బాధితులు

అక్షర దర్బార్,కాటారం: కాటారం, మలహర్ మండలానికి చెందిన కొంతమంది ప్రజలు ఇటీవల అనారోగ్యం బారిన పడగా పెద్ద మొత్తం లో వైద్య ఖర్చులయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాన్ని తెలంగాణ ఐటీ మినిష్టర్ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లిన కార్యకర్తలు బాధితులతో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ధరఖాస్తులు చేయించారు. దీంతో స్పందించిన ఐటీ మినిష్టర్ శ్రీధర్ బాబు కాటారం మండలానికి చెందిన 44 చెక్కులు, మలహర్ మండలానికి 56 సీఎం రిలీఫ్ చెక్కులను మంజూరు చేయించారు. వీటిని శుక్రవారం శ్రీధర్ బాబు వ్యక్తిగత సహాయకుడు ఆకుల చంద్ర శేఖర్ నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి చెక్కులను అందజేయగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియచేశారు.

లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న చంద్రశేఖర్

క్వింటాల్‌కు రూ.400

పీడీఎస్‌లో సన్న బియ్యం వసూళ్లు!

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:

పౌర సరఫరాల సంస్థకు చెందిన హనుమకొండలోని మండల లెవెల్ స్టాక్ (ఎంఎల్ఎస్) పాయింట్ గోదాము వద్ద అక్రమాలు అడ్డూ అదుపు లేకుండా సాగుతున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ నెలనెలా తూకం వేయకుండా పెద్ద మొత్తంలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) రైస్ ను మిగుల్చుకోవడమే కాకుండా సన్న బియ్యం రూపంలో కూడా అదనపు ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నట్లు సమాచారం. రేషన్ దుకాణాలకు అందజేయడం కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న పీడీఎస్ రైస్ నుంచి సన్నబియాన్ని కొందరు డీలర్లకు ఇస్తుండటం ద్వారా ఒక్కో క్వింటాకు రూ.400 చొప్పున వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఇలా ప్రతినెల కొన్ని వందల క్వింటాళ్ల సన్నబియ్యం బియ్యాన్ని తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న రేషన్ డీలర్లకు అందజేస్తున్నట్లు తెలిసింది. తద్వారా ఏటా సమకూరుతున్న రూ.లక్షలను ఎంఎల్ఎస్ గోదాము నిర్వాహకులతో పాటు వీరికి సహకరిస్తున్న జిల్లాలోని ఓ అధికారి వాటాలుగా పంచుకుంటున్నట్లు సమాచారం. తూకం వేయకుండా ఈ గోదాము వద్ద నెలనెలా జరుగుతున్న అక్రమాలను తాజాగా 'అక్షరదర్బార్' పత్రిక వెలుగులోకి తేవడంతో ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు రంగంలోకి దిగినట్లు తెలుస్తుంది. తూకం వేయకుండా రేషన్ డీలర్లకు బ్యాగు లెక్కన పీడీఎస్ రైసును అందజేస్తుండటం ద్వారా పౌర సరఫరాల సంస్థలోని ఈ గోదాము నిర్వాహకులు, అధికారులు కలిసి ప్రతినెల ఎంత మేరకు అవినీతికి పాల్పడుతున్నారు?, ఇందులో ఎవరి పాత్ర ఎంత ఉంది?, ప్రతినెల ఎవరికి ఎంత ఆమ్‌దాన్ సమకూరుతుంది? అనే వివరాలను లోతుగా సేకరిస్తున్నట్లు తెలిసింది. తమ నెట్ వర్క్ ద్వారా సేకరిస్తున్న వివరాలతో ఈ గోదాము వద్ద జరుగుతున్న అక్రమాలపై సమగ్ర నివేదికను రూపొందించి ప్రభుత్వానికి పంపే పనిలో ఉన్నట్లు సమాచారం.

- మార్కెట్ లో రూ.3 వేలకు...

ప్రభుత్వం ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో రైతుల నుంచి కామన్, గ్రేడ్ ఏ రకం ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేస్తుంది. కొనుగోలు కేంద్రాల నుంచి సీఎంఆర్ విధానంపై ఈ ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తుంది. రైస్ మిల్లర్లు ఈ రెండు రకాల ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి స్టేజి-వన్ గోదాముల్లో సీఎంఆర్ కింద బియ్యాన్ని డెలివరీ చేస్తున్నారు. ఇందులో సన్న బియ్యం కూడా ఉంటుండటం గమనార్హం. స్టేజి- వన్ గోదాముల నుంచి ప్రతినెల పీడీఎస్ రైస్ ను రేషన్ కార్డుదారులకు పంపిణీ చేయడానికి సర్కారు నెలనెలా ఎంఎల్ఎస్ పాయింట్ల గోదాములకు సరఫరా చేస్తుంది. ఇక్కడే గోదాముల ఇన్చార్జీలు అక్రమాలకు తెర లేపుతున్నారు. తమ గోదాంకు వచ్చిన బియ్యం బస్తాల్లో సన్న బియ్యం బస్తాలను గుర్తించి పక్కన వేయిస్తున్నారు. ఆ సన్న బియ్యం బస్తాలను తమ గోదాం పరిధిలోని రేషన్ దుకాణాల డీలర్లలో తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న డీలర్లకు అప్పగిస్తున్నారు. ఈ క్రమంలో క్వింటాకు రూ.400 చొప్పున ముందుగానే వసూలు చేస్తున్నారు. హనుమకొండలోని ఎంఎల్ఎస్ గోదాం వద్ద కొన్నేళ్ల నుంచి ప్రతినెల ఈ దందా కొనసాగుతుంది. కొన్ని వందల క్వింటాళ్ల సన్నబియాన్ని డీలర్లకు ఇస్తుండటం ద్వారా పెద్ద మొత్తంలో అక్రమ ఆదాయాన్ని గడిస్తున్నారు. ఏసన్న బియ్యాన్ని డీలర్లు మార్కెట్లో క్వింటాకు రూ.3000 చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిసింది. లాభం ఉంటుండటం వల్ల డీలర్లు ఎంఎల్ఎస్ గోదాము ఇన్చార్జికి క్వింటా రూ.400 చొప్పున ఇచ్చేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలిసింది.

అక్షరదర్బార్ కథనంతో రంగంలోకి నిఘా విభాగాలు

- ఎంఎల్ఎస్ గోదాములకు నెలనెలా పీడీఎస్ రైస్ సరఫరా
- ఆ రైస్ బ్యాగుల్లో దొడ్డు బియ్యంతో పాటు సన్న బియ్యం బస్తాలు
- సన్నబియ్యాన్ని గుర్తించి ఎంఎల్ఎస్ గోదాము వద్ద డీలర్లకు అందజేత
- క్వింటాల్ లెక్కన డీలర్ల నుంచి ముందే వసూలు
- తద్వారా సమకూరుతున్న ఆదాయాన్ని వాటాలుగా పంపకం
- హనుమకొండ ఎంఎల్ఎస్ గోదాము వద్ద అడ్డూ అదుపు లేని అక్రమాలు

కొత్త రేషన్ కార్డుల జారీ ఎప్పుడో!

- పదేళ్లుగా ఎదురుచూపులు
- అన్ని పథకాలకు రేషన్ కార్డే ప్రామాణికం
- సంక్షేమ పథకాలకు దూరమవుతున్న లబ్ధిదారులు
- కొత్త ప్రభుత్వంలోనైనా జారీ చేస్తారని ఆశగా ఎదురు చూపులు
- ఇంకా స్పష్టం చేయని సర్కార్

అక్షర దర్బార్,తొర్రూరు: నూతన రేషన్ కార్డుల జారీపై ఉత్కంఠ నెలకొంది. గడచిన పదేళ్లుగా నిరుపేదలు ఏ పథకానికి నోచుకోలేదు. ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టిన ప్రతి దానికి రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకోవడంతో ప్రజలు పలు పథకాలకు అర్హత సాధించలేకపోయారు. దీంతో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు లేకపోవడం నిరుపేద కుటుంబాలకు శాపంగా మారింది. గత ప్రభుత్వం కొత్త కార్డులు అందించకపోగా కార్డుల్లో చేర్పులు, మార్పులకు కూడా నోచుకోని పరిస్థితి. దాదాపు ఆరేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. అనేక మంది పేదలు సర్కారు సాయానికి ఏళ్లుగా దూరం అవుతూనే ఉన్నారు. గత ప్రభుత్వానికి రేషన్ కార్డుల జారీకి సంబంధించిన ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. తాజాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డుల జారీకి సిద్ధమైంది.

అన్నింటికి అదే ప్రామాణికం..!

పేదలకు చౌక ధరల సరుకులు అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రభుత్వం తీసుకొచ్చింది. దీంతో రేషన్ కార్డుదారులు లబ్ధి పొందుతున్నారు. ఇదే నిబంధన అన్ని పథకాలకు ప్రామాణికంగా మారింది. ప్రజా పంపిణీ బియ్యం కావాలన్నా, పింఛన్ కావాలన్నా, రుణమాఫీ జరగాలన్నా, ఇందిరమ్మ ఇండ్లకు సైతం రేషన్ కార్డు ఉండాల్సిందే. ప్రభుత్వం అమలు చేసే అన్ని పథకాలకు రేషన్ కార్డు దారులే అర్హులు. పదేళ్లుగా రేషన్ కార్డుల జారీ లేకపోవడంతో పేద ప్రజలు అనేక పథకాలకు దూరం అయ్యారు. తాజాగా మంత్రివర్గ ఉప సంఘం తీసుకున్న నిర్ణయంతో పేదల నిరీక్షణకు తెర పడినట్లు అయింది.

జాప్యంతో పథకాల లబ్ధికి దూరం..

కొన్నేళ్లుగా కొత్త కార్డుల జారీ నిలిచిపోగా ఉన్న కార్డుల్లో మార్పులకు అవకాశం లేకుండా పోయింది. అయినా మీసేవాలో సభ్యులను జత చేసేలా ఆన్లైన్లో వెసులుబాటును గడిచిన పదేళ్లలో ఐదారుసార్లు కల్పించారు. కొత్త కార్డు వస్తుందన్న ఆశతో ఉమ్మడి కుటుంబంలోని తమ కార్డు నుంచి పేర్లను కొందరు తొలగించారు. మరికొందరు కొత్తగా పెళ్లికావడంతో అత్తింట్లో పేరును జత చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. పేరు తొలగించుకున్న వారికి అటు పుట్టింట్లో బియ్యం రాక, కొత్త కార్డులో పేరు నమోదు కాక నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. మరోపక్క ఎదిగిన పిల్లలకు స్కాలర్ షిప్ ల విషయంలో, ఆస్పత్రులకు వెళ్లే విషయంలో సమస్య ఎదురవుతోంది. ఆరోగ్యశ్రీ పథకానికి ప్రస్తుతం ఆధార్ కార్డును ప్రామాణికం చేసినప్పటికీ మొన్నటి వరకు కేవలం రేషన్ కార్డుని ప్రామాణికంగా తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వ పథకాల అమలుకు ఆహార భద్రత కార్డును ప్రామాణికంగా తీసుకోవడంతో కొత్త కార్డులు ఎప్పుడిస్తారని యువ జంటలు ఏళ్లుగా ఎదురు చూస్తున్నాయి. అయితే తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సైతం ఆమోదం తెలపడంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారిలో ఆశలు చిగురిస్తున్నాయి. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పౌరసరఫరా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించబోతున్నట్లు చెప్పడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయి. మళ్లీ కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు జారీ చేస్తారోనని ఎదురు చూపులు మొదలయ్యాయి.

న్యాయ వ్యవస్థపై అపార నమ్మకం

నా వ్యాఖ్యలు వక్రీకరించారు
: సీఎం రేవంత్ రెడ్డి

అక్షరదర్బార్, హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ రావడంపై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయనపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. సుప్రీం వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చారు. తన వ్యాఖ్యలను కొన్ని మీడియా సంస్థలు వక్రీకరించాయని ఆయన పేర్కొన్నారు. తనకు న్యాయ వ్యవస్థపై అపారమైన నమ్మకం ఉందని.. సుప్రీం కోర్టు తీర్పును తప్పుబట్టే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు. తన వాఖ్యలను తప్పుగా చిత్రీకరించి ప్రచారం చేయడంపై విచారం వ్యక్తం చేస్తున్నట్లు రేవంత్ తెలిపారు.